



# మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 20 - ఏప్రిల్ - 2026

4 పేజీలు





## 'ఆపరేషన్ వజ్రప్రహార్' మెరుపు దాడులు 450 ఇళ్లలో సోదాలు. పకడ్బందీగా తనిఖీలు.

**పీలేరు ఏప్రిల్ 19 మనం న్యూస్ :** మాదకద్రవ్యాల కట్టడికి మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా, రాయచోటి సబ్ డివిజన్ లోని పీలేరు పట్టణ పరిధిలోని శ్రీనాథపురం కాలనీ, రాజీవ్ నగర్ కాలనీల్లో ఆదివారం వేకువజామున 'మెగా కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఐజీపీ (ఈగల్ చీఫ్)ఏ.కే. రవి కృష్ణ మార్గదర్శకత్వంలో, అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచనలతో రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ నేతృత్వంలో సుమారు 60 మందికి పైగా పోలీసు అధికారులు, ఈగల్ టీమ్ సభ్యులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై నిఘా పెంచడంలో భాగంగా పోలీసులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అనుమానాస్పద ఇళ్లు, అద్దె భవనాలు ఖాళీ ప్రదేశాల్లో జరిపిన ఈ సోదాల్లో మొత్తం 450 ఇళ్లు, 1200 మంది వ్యక్తులు. 214 వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో సరైన పత్రాలు లేని 64 మోటార్ సైకిళ్లు, 5 ఆటోలు, 1 ఇన్నోవా కారుపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. శ్రీనాథపురం కాలనీకి చెందిన నీళ్ళ శివ శంకర్ వద్ద నుండి 15 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, కుటుంబాలపై వాటి ప్రభావం గురించి పోలీసులు వివరించారు. ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ



"ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" చేయించారు. డ్రగ్స్ రహిత సమాజమే మా లక్ష్యం. ఈ దిశగా నిరంతరం నిఘా కొనసాగుతుంద"ని రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ స్పష్టం చేశారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించేవారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. అత్యవసర సమాచారం కోసం EAGLE టోల్ ఫ్రీ నెంబర్ 1972పోలీస్ హెల్ప్‌లైన్ 112 కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. ఈ ఆపరేషన్‌లో పీలేరు కలికిరి సీఐలు సబ్ డివిజన్ ఎస్ఐలు, ఈగల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు 'డయల్ యువర్ ఏపీఎస్పీడిసిఎల్ సిఎండి'



**తిరుపతి, ఏప్రిల్ 19:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20వ తేదీన ఉదయం 10:00 గం॥ల నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం॥ల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు. తిరుపతి: 8712652679,చిత్తూరు: 7993147979, నెల్లూరు: 08612320427, అన్నమయ్య: 9440817449, కడప: 08562242457, కర్నూలు: 7382614308, నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350, శ్రీసత్యసాయి: 9963707847.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి :** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 20వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు అదనపు కమిషనర్ శారదా దేవి తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## చెవిరెడ్డిది అవినీతి అరాచక పాలన...

# పులివర్తిది అభివృద్ధి, సంక్షేమ పాలన

**మాజీ టిడిపి అధ్యక్షుడు కే నర్సింహారెడ్డి.**

**సీఎంఆర్ డొల్ల కంపెనీ పేరుతో తుడా నిధులు దోచుకోలేదా...?**

**చంద్రగిరి అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసిపి నాయకులు విమర్శలు.**



**రామచంద్రపురం, ఏప్రిల్ 19 మనం న్యూస్ :** గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో అవినీతి అరాచకం పాలన రాజ్యమేలిందని.... మా కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజా పాలన సాగుతున్నదని మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కే నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యేగా అభివృద్ధిని విస్మరించి, కుటుంబ పాలన సాగించారని విమర్శించారు. చెవిరెడ్డి పదేళ్ల ఎమ్మెల్యే పాలనలో చంద్రగిరి పాతికేళ్లు అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందన్నారు. చెవిరెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన సీఎంఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ పేరుతో తుడా నిధులను దోచుకున్నారని ఆరోపించారు. అబ్బా కొడుకులు తుడా చైర్మన్ గా తుడా పనుల న్నీ సీఎంఆర్ కంపెనీకి అప్పచెప్పి, గ్రామాలలో పనులు చేసిన కార్యకర్తల నుండి జీఎస్టీ పేరుతో కోట్లాది డబ్బులు దోచుకున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్వహించిన స్థానిక ఎన్నికలను ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించకుండా అరాచకాలు సృష్టించి, ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ పదవులను ఏకగ్రీవం చేసుకున్నారని గుర్తు చేశారు. గ్రామాలలో కక్షపూరితంగా కుంటి సాకులు పెట్టి పింఛన్లు, రేషన్ కార్డులు, తొలగించిన ఘనత వైసిపి నాయకులదేనని పేర్కొన్నారు.. పులివెందల రాజారెడ్డి సంస్కృతితో చంద్రగిరిని గంజాయి చంద్రగిరిగా మార్చి యువతను పెడదారిన పెట్టించారని ఆరోపించారు , నేడు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమం, ప్రజా పాలన పరుగులు తీస్తున్నదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నానిది చిత్తూరు కాదు... చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పులివర్తి వారి పల్లి గ్రామమని వైసిపి నాయకులు తెలుసుకోవాలన్నారు. చంద్రగిరిలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, సీఎం పవన్ కళ్యాణ్ ల సహకారంతో ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తన స్థాయిని మరిచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వైసీపీ నాయకులు విమర్శలు చేయడం, సిగ్గుచేటుగా ఉందన్నారు. రెండేళ్లలో ఎమ్మెల్యే నాని చేసిన అభివృద్ధితో నియోజకవర్గం పదేళ్లు ముందుకెళ్ళిందన్నారు. చెవిరెడ్డి కుటుంబం చేసిన తప్పులను కప్పుపుచ్చుకోవడానికి ఇతరులపై అసత్య ఆరోపణలు విమర్శలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు ఢిల్లీ నాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, హరి ప్రసాద్, చెరుకుల రవికుమార్, ముని రామిరెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, రంజిత్ కుమార్, సాయి ప్రసాద్ రెడ్డి,, సుబ్రహ్మణ్యం రెడ్డి, మోహన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి లోకేష్ కి అభినందనలు.

టీడీపీ శుభాష్.



**పీలేరు ఏప్రిల్ 19మనం న్యూస్** :టీడీపీ జాతీయవర్కింగ్ ప్రెసిడెంట్ గా నియాకం ఐన మంత్రి నారా లోకేష్ కి అభినందనలు శుభాకాంక్షలు అంటూ పీలేరు మండల తెలుగుదేశం పార్టీ యస్సి అధ్యక్షులు నగరిమడుగు సుభాష్, సీనియర్ తెలుగు దేశం నాయకులు ఆనందస్వామిఅన్నారు. ఆదివారం మనం న్యూస్ మాట్లాడుతూ, యువగలం రథసారధి, తెలుగుదేశం పార్టీకి భవిష్యత్ నేత లోకేష్ ని జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గానియమించిన సందర్భంగా అభినందనలు ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పచెప్పిన జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలియచేస్తున్నామనీ యువనాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ ఇంకా అభివృద్ధి చెంది, కార్యకర్తలకు అన్ని విధాలా భరోసా ఇస్తారని, పార్టీని చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తారని మా యొక్క ప్రగాఢ విశ్వాసం, ఇప్పటికే విద్య,, ఐ టి శ్యాఖమాత్యులుగా గొప్పగా రానిస్తూ రాష్ట్రభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. అలాగే భగవంతుడు ఆశీస్సులతో పార్టీలో, ప్రభుత్వంలో మంచి పేరు తెచ్చుకుని, తండ్రికి తగ్గ తనయుడుగాఎదగాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.

# నడకే లక్ష్యం సేవే మార్గం

**- ఆర్కాట్ కృష్ణ ప్రసాద్**

**- కన్వెన్షన్ చైర్మన్, వాకర్స్ ఇంటర్నేషనల్**



**తిరుపతి, ఏప్రిల్ 19, మనం న్యూస్:** ఈ ఉదయం ఏడు గంటలకు తిరుపతి గరికపాటి రోడ్డు నందలి వినాయక సాగర్ నందు వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ ఇంటర్నేషనల్ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో వార్షికోత్సవ సంబరాలు తిరుపతిలోని 15వివిధ వాకర్స్ అసోసియేషన్ల ప్రతినిధుల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మరియు సంకల్ప హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన డా.నాగరాజు కుమార్ లు విచ్చేసారు. ముఖ్య అతిథులు వాకర్స్ ఇంటర్నేషనల్ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న లోగోను ఆవిష్కరించారు. తర్వాత భారీ కేకును కట్ చేసి వాకర్స్ కు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సంకల్ప హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నాగరాజు కుమార్ గారు మాట్లాడుతూ ప్రతినిత్యం నడక వల్ల గుండె పదిలంగా ఉంటుందని మరియు గుండె జబ్బులు దరి చేరవని తెలియజేశారు. వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఏర్పడి 40 సంవత్సరాలు అయిన తరుణంలో ఈ సంబరాలకు తాను ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. తర్వాత వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాకర్స్ ఇంటర్నేషనల్ వార్షికోత్సవ సందర్భంగా తిరుపతిలోని అన్ని వాకర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు ఈ సంబరాలకు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. నడకే లక్ష్యం సేవే మార్గంగా ప్రతి ఒక్క సభ్యుడు నడుచుకోవాలని సూచించారు. తర్వాత వాకర్ సభ్యుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వినాయక వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి, కార్యదర్శి సుబ్బారావు, సాయిబాబా రెడ్డి, సాయి కృష్ణంరాజు,యోగ వెంకటేశ్వర్లు, శాంతి, వెంకటేశ్వర రాజు, వివిధ వాకర్స్ అసోసియేషన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా ప్రచార కమిటీ విభాగ సెక్రటరీగా సాయి అవినాష్. సోషల్ మీడియా ఇవ్వగా సెక్రటరీగా రమేష్ రెడ్డి ఎన్నుకున్నారు



**బంగారుపాళ్యం చిత్తూరు ఏప్రిల్ 19 మనం న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి . ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా ప్రచార కమిటీ విభాగం సెక్రటరీ గా నియమింపబడిన సాయి అవినాష్, సోషల్ మీడియా విభాగం సెక్రటరీ గా రమేష్ రెడ్డి, యువజన విభాగం సెక్రటరీ గా కుమార్ రెడ్డి మన నియోజకవర్గ ఇంచార్జ్ డా!! ఎం సునీల్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని గత ప్రభుత్వంలో జగనన్న చేసిన మంచి పనులను ప్రజలకు చేరవేసి మళ్లీ జగనన్న వస్తే అభివృద్ధి మీద రాష్ట్రం పరిగెడుతుంది అని దశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో యువకలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## మొగిలి ఆలయంలో డి.మంజునాథ్

# అర్చకులను వేధించడం మానుకోవాలి

**గ్రామస్తులపై ఫిర్యాదు చేయడం భావ్యం కాదు**

**మొగిలి ఆలయ భూములు మింగేసిన డి.మంజునాథ్ పై అధికారులు చర్యలు తీసుకోవాలి**

**లెక్కపక్కలేని గుడి డబ్బులను మింగినద వ్యక్తి డి.మంజునాథ్**

**ఒక పార్టీలో గెలిచి మరో పార్టీకి పోయిన వ్యక్తి డి. మంజునాథ్**

**కుటుంబ సభ్యులు**

**ఇతని మాటలు ఎవరు నమ్మరు మీడియా సమావేశంలో అర్చకులు గ్రామస్తులు ఆవేదన**



**బంగారుపాలెం ఫిబ్రవరి 19 మనం న్యూస్ :** పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని శ్రీమొగిలీశ్వర స్వామి ఆలయంలో అర్చకుల పైన నానా బుత్తుల తిట్టి వారిపైన దౌర్జన్యం చేయడం గ్రామస్తులు పైన దౌర్జన్యం చేయడము. గుడి భూములు మింగేసిన వ్యక్తి ది. మంజునాథ్. కూడా ఒక మాట మాట్లాడము ఆలయ డబ్బులు మింగేసిన వ్యక్తి జలకంఠేశ్వర స్వామి ఆలయం డబ్బులు గుడి గోపురం మరమ్మతులకు చేపట్టిన డబ్బులు స్వామి ఆలయ భూములు అక్రమంగా ఆక్రమించిన వ్యక్తి డి. మంజునాథ్ అని ఆదివారం మొగిలి ఆలయం అర్చకులు, గ్రామస్తులు గోపి ప్రసాదు రెడ్డి. పెదబాబు,సురేంద్ర, హేమచంద్ర నాయుడు,వాసు నాయుడు,అర్చకులు మంజు వారి కుటుంబ సభ్యులు. రెడ్డప్ప గురుకుల్,దండపాని గురుకులు పలువురు మీడియా సమావేశంలో తెలిపారు. అనంతరం ఎన్ హెచ్ ఫోర్ హైవేలో ఆయన ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్నాడు.వారి చెల్లి పేరుతో ఫోర్జరీ సంతకాలు చేసి.వీఆర్వోలు చేతిలో వేసుకొని చెల్లి పేరుతో ఒక ఇంటి స్థలం ఆక్రమించారు. ఇదే కాక మరెన్నో ఫోర్జరీ చేసి ఆలయ భూములతో పాటు ఆలయ డబ్బులు కూడా కాజేసిన వ్యక్తి మాజీ సర్పంచ్ కుమారుడు డి.మంజునాథ అని మీడియా ముందు గ్రామస్తులు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. మొగిలి ఆలయ భూమిఇంటి స్థలం 94 సర్వే నెంబర్లు.97 బార్ సర్వే నెంబరు వేసి ఫోర్ జీరో నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చెల్లి పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు.ఇటువంటి అక్రమాలకు పాడిపడిన ది. మంజునాథ పై అధికారులు కానీ పార్టీ నాయకులు గాని ఎవరు సపోర్ట్ చేయకూడదని పత్రిక సమావేశంలో తెలియజేశారు.దేవరకొండ డబ్బులు 2 లక్షల 85000 వస్తే దీనికి 60 రూపాయల మాత్రమే బ్యాంకుల వేశారని మంజునాథ గ్రామస్తులకు తెలిపారు. ఏకంబర నాయుడు డబ్బులు ఇచ్చి కొనుక్కున్న స్థలాన్ని కూడా కొంతవరకు అవకతల చేశారని ఏకాంబరం నాయుడు మీడియా సమావేశంలో తెలియజేశారు. గోపి ప్రసాద్ రెడ్డి బిజెపి పార్టీ కోసం నీతి నిజాయితీగా ఆయన సొంత డబ్బులతో ఖర్చుపెట్టి ప్రజలకు సేవ చేస్తుంటే మాజీ సర్పంచ్ కుమారుడు డి.మంజునాథ నేను కార్యక్రమం చేశానని మీడియా వాళ్ళు పిలిచి పేపర్లో న్యూస్ లు వేసుకుంటాడు. ఎస్టీలకు ఇచ్చిన స్థలాన్ని ఆక్రమించారు.వాటర్ ట్యాంకు పంచాయతీ నిధులతో నిర్మిస్తే ఆయన ఆవుల కోసం వేసిన గడ్డికి నీళ్లు కట్టుకుంటారు. ఇది ఏమి అని గ్రామస్తులు అడిగితే నా ఇష్టం అని అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తున్నారు.మొగిలి ఆలయము కామాక్షమ్మ స్వామి దేవరకొండ ఆలయ అభివృద్ధి కోసం అర్చకులు. గ్రామస్తులు అభివృద్ధి చేయాలని పాటుపడుతుంటే ది. మంజునాథ మాత్రం ఆయన పొట్ట నింపుకోవడానికి వారి కుటుంబం పొట్ట నింపుకోవడానికి ఆలయ భూములను ఆక్రమించి ఆలయ డబ్బులు ఆక్రమించి ప్రజలపై దౌర్జన్యం చేసి తప్పుడు ప్రచారం చేస్తూ డబ్బు లెక్కల చెప్పకుండా మింగేస్తున్నాడని అన్నారు.పై అధికారులకు జిల్లా కలెక్టర్ కు ఎండోమెంట్ అధికారులు ఆలయ భూములు సర్వే చేసి ఆర్ అండ్ బి అధికారులు భూములను సర్వే చేసి మాజీ సర్పంచి కుమారుడు డి మంజునాథ ఆక్రమించిన భూములన్నీ దేవాలయానికి చెందాలని గ్రామస్తులు అధికారులకు మీడియా సమావేశంలో కోరారు. ఆలయానికి న్యాయం చేయాలని గ్రామస్తులు అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసు నాయుడు,పెదబాబు, హేమచంద్ర నాయుడు,గోపి ప్రసాద్ రెడ్డి,మంజు,సురేంద్ర, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుపతిలోని టి.టి.డి మహతి ఆడిటోరియం వేదికగా తిరుపతి సిటీ ఛాంబర్ 29వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం




**తిరుపతి, ఏప్రిల్ 19, మనం న్యూస్:** 1997లో ఒక చిన్న సంస్థగా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ తిరుపతి సిటీ ఛాంబర్, నేడు తన 1250వ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకుని ఒక అరుదైన మైలురాయిని చేరుకోవడం విశేషం. ఎటువంటి ప్రభుత్వ లేదా బాహ్య ఆర్థిక సహాయం లేకుండా, కేవలం సభ్యుల అంకితభావంతో మూడున్నర లక్షల మందికి పైగా లబ్ధి చేకూర్చిన ఈ సంస్థ ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకమని సభలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. ముఖ్యంగా వ్యవస్థాపక అధ్యక్షులు అయూబ్ ఖాన్ మరియు వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ వై. షణ్ముగం యాదవ్ ల నాయకత్వాన్ని ప్రముఖులు అభినందిస్తూ, భారత రాష్ట్రపతి నుండి పారిశుధ్య కార్మికుల వరకు ప్రతి ఒక్కరినీ ఒకే వేదికపై గౌరవించే ఉన్నతమైన సంస్కృతిని వీరు నెలకొల్పారని ప్రశంసించారు. అయూబ్ ఖాన్ నిరంతర శ్రమ, షణ్ముగం యాదవ్ దూరదృష్టి వల్లే 29 ఏళ్ల పాటు సేవా కార్యక్రమాలు అవ్యహతంగా సాగాయని వారు పేర్కొన్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమాజంలో నిజమైన సేవకులను గుర్తించి సత్కరించడం ద్వారా ఈ ఉగాది పండుగకు సిటీ ఛాంబర్ నిండుదనాన్ని తీసుకువచ్చిందని పేర్కొనగా, మాజీ ఎమ్మెల్యేలు ఎ. మోహన్ మరియు గాంధీ ఈ సంస్థ తిరుపతి నగరానికే గర్వకారణమని కొనియాడారు. మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ కూడా ఛాంబర్ సభ్యుల సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ దళవాయి చలపతి రావు గారితో పాటు, 70 ఎకరాల అరణ్యాన్ని సృష్టించిన పర్యావరణ పరిరక్షకుడు దుసర్ల సత్య నారాయణ, తోలుబొమ్మలాటలో జాతీయ అవార్డు గ్రహీత ఎస్. చిదంబరరావులను సభ ఘనంగా సత్కరించింది. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను డాక్టర్ పి. రవిరాజు, కె.ఎస్. నంజుండప్ప, మరియు కె. గిరిధర కుమార్ అందుకున్నారు. అలాగే 2026 ఏడాదికి గానూ ఉగాది పురస్కార గ్రహీతలుగా జి. భూమినాథన్, డాక్టర్ చందన స్రవంతి పారి, శ్రీమతి రజిని, వి. రమేష్ బాబు, వి. శ్రీరామ్ యాదవ్, లయన్ వడ్డాది నాగిని, మరియు సాయి లక్ష్మిలు గౌరవించబడ్డారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ ప్రొఫెసర్ స్టాన్లీ, డాక్టర్ పి.ఎస్. కరుణానిధి, డాక్టర్ సి. స్వరాజ్య లక్ష్మి, మరియు డైరెక్టర్లు డాక్టర్ పి. గోపాల్, డాక్టర్ అలీషా పర్వీన్ తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించగా, దిక్కి డ్యాన్స్ అకాడమీ వారి సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి.

# మట్లివారిపల్లెలో రైతులకు అండ గా ఉంటా...!

## చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 19మనం న్యూస్ :** దిగవూరు పంచాయతీ మట్లివారిపల్లిలో టీడీపీ నేతలు చేసిన అరాచకంతో పొలాలకు వెళ్లే రైతులు నరకం చూడాల్సి వస్తోందని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి కి రైతులు విన్నవించారు.రైతుల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారమయ్యేంత వరకు తోడుగా వుంటామని ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ సానుభూతిపరులైన రైతుల పొలాలకు వెళ్లకుండా అడ్డంకులు సృష్టిస్తూ గుంతలు తవ్వడం, కంచెలు వేయడం వంటి ఘటనలను ఆయన తీవ్రంగా ఖండించారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి రైతుల నుంచి తీసుకున్న సమాచారం మేరకు మాట్లాడుతూ రైతుల భూములకు వెళ్లే మార్గాలను అక్రమంగా తవ్వేసి అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు ఇటువంటి దుర్మార్గ చర్యలు ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. రాజకీయ కక్షలతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం అనైతికమని, దీనిపై సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని పలువురు రైతులు పొలాలకు వెళ్లే దారులు మూసివేయడంతో పంటల సంరక్షణ కష్టంగా మారిందని, రోజువారీ వ్యవసాయ పనులు నిలిచిపోయాయని వాపోయారు. దీనిపై స్పందించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, రైతులకు భరోసా ఇస్తూ "మీ సమస్య పరిష్కారమయ్యేంత వరకు అండగా వుంటానని, అధికారులపై కోర్టులో కేసు పెట్టేందుకు తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అంతకంటే ముందు ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, రైతుల హక్కులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను



కోరారు.రైతులను పరామర్శించిన వారిలో స్థానిక వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే రంగన్నగారిగడ్డలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పనులు ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# చిన్నగొట్టిగల్లులో గ్రానైట్ దందా బహిర్గతం..!

**-సరిహద్దులు దాటుతున్న బ్లాక్‌స్టోన్ గ్రానైట్ వ్యాపారం**

**అనుమతులు లేకుండానే పేలుడు పదార్థాలు వినియోగం**

**చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి రాకతో బయటబడ్డ అక్రమ తవ్వకాలు**

**అక్రమ తవ్వకాలను ఆపకుంటే ఉద్యమిస్తామని హెచ్చరిక**



**తిరుపతి, ఏప్రిల్ 19, మనం న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలంలో అక్రమంగా సాగుతున్న గ్రానైట్ క్వారీ దందా బహిర్గతమైంది.. వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తన వెంట పార్టీ నేతలు, మీడియాను అక్రమ మైనింగ్ జరుగుతున్న క్వారీ దగ్గరకు వెళ్లడంతో అక్కడ పెద్ద ఎత్తున జరిగిన తవ్వకాలు బయటపడ్డాయి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మీడియా అక్కడకు వస్తుందని ముందే తెలుసుకున్న అక్రమార్కులు అక్కడ నుంచి జారుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలం రంగన్నగారిగడ్డ రెవెన్యూ పరిధిలో అక్రమంగా మైనింగ్ జరుగుతున్నట్టు తెలుసుకున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆదివారం పార్టీ నాయకులు, మీడియాను వెంటబెట్టుకుని అక్కడకు వెళ్లడంతో గుట్టురట్టయ్యింది. క్వారీని అక్రమంగా ఎంత తవ్వేశారు.. ఎంత విలువ చేసే గ్రానైట్‌ను తరలించేశారు అన్న విషయాలను స్థానికుల ద్వారా తెలుసుకున్న హర్షిత్ రెడ్డి విస్మయం వ్యక్తం చేయాల్సి వచ్చింది. ఎంతో విలువైన బ్లాక్ గ్రానైట్ స్టోన్‌ను రవాణాకు సిద్ధంగా వుంచి నంబర్లు రాసి పెట్టడాన్ని హర్షిత్‌రెడ్డి మీడియాకు చూపించారు.

**ఇప్పటికే వంద కోట్లు గ్రానైట్ తరలించారు..**

ఏపీ మైనింగ్, రెవెన్యూ శాఖల నుంచి ఏలాంటి అనుమతులు తీసుకోకుండానే గ్రానైట్ తవ్వకాలు జరిపి వంద కోట్లు విలువైన బ్లాక్ స్టోన్ గ్రానైట్‌ను తరలించేశారని, ఇప్పుడు రూ.70 కోట్లు విలువైన గ్రానైట్ తరలించడానికి సిద్ధం చేసినట్టు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి మీడియాకు వివరించారు. ఈ అక్రమ గ్రానైట్ తవ్వకాలు వెనుక చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హస్తం ఉందని ఆరోపించారు. ఎందుకంటే ఆయనకు క్వారీల నిర్వహణలో మంచిపట్టు వుందని, బ్లాక్ స్టోన్ గ్రానైట్‌కు ఎంత విలువ ఉంటుందో తెలుసునన్నారు. ఆ క్వారీ తవ్వకాలకు చట్ట బద్ధంగా ప్రభుత్వం నుంచి అనుమతులు రావడానికి ఆలస్యమవుతుందని గ్రహించి తన ఎమ్మెల్యే అధికారాన్ని ఉపయోగించి ఇలా అక్రమంగా తవ్వేస్తున్నారని ఆరోపించారు. అధికారులు, పోలీసులు ఇటువైపు రాకుండా తన అధికార బలంతో కట్టడి చేశారన్నారు. అక్రమ మైనింగ్ జరుగుతున్న ప్రదేశాన్ని తాను స్వయంగా సందర్శించినపుడు భారీ పేలుడు పదార్థాలు కూడా అక్కడ కనిపించాయని, పరిసర గ్రామాల ప్రజలు, రైతులు ఇటువైపు రావడానికి భయాందోళన చెందుతున్నారన్నారు. చిన్నగొట్టగల్లు ప్రాంతం నుంచి భారీ ఎత్తున గ్రానైట్ అక్రమ రవాణా పెద్ద ఎత్తున సాగుతున్నా రవాణా, పోలీసు, మైనింగ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తూ ఏలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తుంటే మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దీనిపై జిల్లా మైనింగ్ అధికారులకు, కలెక్టర్‌కు స్థానికులు ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

**పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం..**

అక్రమ క్వారీ దగ్గరకు తాను మీడియాతో వస్తున్నట్టు తెలిసి యంత్రాలు, కార్మికులు, సంబంధిత వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. అక్రమంగా తవ్విన బండలను దొంగ వే బిల్లులతో తరలిస్తుండగా పోలీసులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మద్దతుతోనే ఎమ్మెల్యే నాని అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని, ఇందులో ప్రభుత్వ పెద్దలకు కూడా వాటా ఉన్నట్టు ఆరోపించారు. అక్రమ మైనింగ్ జరిగే ప్రాంతాన్ని అధికారులు సందర్శించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ జరిగే అక్రమ మైనింగ్ పనులను తక్షణం నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి, తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అక్రమంగా గ్రానైట్ తరలించే లారీలను ప్రజలతో కలసి ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఆయన వెంట మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ సహదేవరెడ్డి, ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సింహాల మోహన్‌లతో పాటు స్థానికులు వున్నారు.

# మంత్రి లోకేష్ ను విమర్శించడం చెవిరెడ్డికి తగదు..!

**బొమ్మగుంట జగదీష్**

**-ఎమ్మెల్యే పులివర్తి నాని ని విమర్శిస్తే భారీ మూల్యం చెల్లించక తప్పదు...!పులిచర్ల మహేష్**

**- చెంగల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి...! విజయ్ నాయక్**

**ప్రెస్ మీట్ లో ఎర్రవారిపాలెం దళిత సంఘం నాయకులు ఫైర్**



**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 19 మనం న్యూస్ :** మంత్రి నారా లోకేష్ ను విమర్శించడం చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి తగదని, వైసిపి నాయకులు తీరు పై తెలుగుదేశం పార్టీ దళిత సంఘ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివారం ఎర్రావారిపాలెం లో స్థానిక విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి కుమార్ తనయుడు బొమ్మగుంట జగదీష్ మాట్లాడుతూ వైసిపి హయాంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి ఎందుకు పనికిరాని బల్లలు, కూరగాయలు, పప్పులు,బెల్లాలలో కనబడుతున్నదేమో గాని మాకైతే కంటికి కనబడడం లేదన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయం కృషి తో వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతు కుటుంబాలకు సాగునీటిని అందించడానికి వృధాగా పోతున్న తలకోన నీటిని చెరువులకు అనుసంధానం చేసేలా 42 కోట్ల రూపాయల వ్యయంతో ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపట్టే విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని, తద్వారా ఎర్ర వారి పాలెం మండలం రైతాంగం వ్యవసాయ పంటలు సశ్య శ్యామలంగా మారుతుందని ప్రకటించారు. కబేలమే శరణ్యము అనుకున్న పశు వులకు నిలువడానికి నీడ కూడా కల్పించని దుస్థితిలో వైసిపి పాలన కొనసాగిందన్నారు. అలాంటి పశుసంపదను కాపాడడానికి 568 కి పైగా గోకులం షెడ్లను మంజూరు చేసి రైతాంగానికి ఉన్న పశు సంపదను కాపాడిన ఘనత ఎమ్మెల్యే పులువర్తి నాని కె దక్కుతుందన్నారు. వైసిపి హయాంలో రైతాంగానికి ఒక్క గోకులం షెడ్డును కూడా ఇవ్వలేని మీరు? అభివృద్ధిని గురించి మాట్లాడడం గురవిందు నలుపుగా ఉందన్నారు. రాజకీయ పలుకుబడితో ఒక్క ఓటును కూడా, ప్రజలు మీకు వేసి గెలిపించిన దాఖలాలు లేకపోయినా,అడ్డదారిలో ఎన్నికైన మీరు ఎంపీపీ అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మా ఎమ్మెల్యే పులివర్తి నాని 44 వేల పై చిలుక ఓట్లతో మెజారిటీ సాధించిన అస్సలు సిసలైన ప్రజా మద్దతు దారుడన్నారు. ఎర్ర వారిపాలెం మండలంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏనాడైనా ఒక్క పూలమాల వేసి దళితులకు అండగా నిలిచిన దాఖలాలు చెవిరెడ్డి చరిత్రలో ఉందా అని ప్రశ్నించారు. మా ఎమ్మెల్యే పులివర్తి నాని దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి అంబేద్కర్ స్ఫూర్తితో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారన్నారు. దళిత నాయకుడు పులిచెర్ల మహేష్ మాట్లాడుతూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చరిత్రలో కూడా చూడలేని, చేయలేని శాశ్వత అభివృద్ధిని....తలకోన నిర్మాణం తో మా ఎమ్మెల్యే పులివర్తి నాని చేపట్టడం....చెవిరెడ్డి రాజకీయ చరిత్రకి ఒక మైలురాయి అని అన్నారు.అభివృద్ధి అంటే పదికాలాలు పాటు ప్రజలకు పనికి వచ్చేదిగా ఉండాలన్నారు. ఎన్నో కంపెనీలను ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే మా ప్రియతమ నాయకుడు మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానిని విమర్శిస్తే వైసిపి నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు విజయ్ నాయక్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో భూదందాలు ఇసుక మాఫియాలో స్మగ్లింగ్లు రాజ్యమేలాయని అన్నారు. వైసిపి నాయకుడు చెంగల్ రెడ్డి విమర్శలను ఖండిస్తూ ఇక నుంచి ఎమ్మెల్యే పులివర్తి నాని పై విమర్శలు చేస్తే సహించే ప్రసక్తే లేదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ నాగరాజ, దనాసి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సర్దార్ గౌతమ్ లచ్చన్న 20 వర్ధంతి



**గీత కార్మికుల సంఘం ఈడిగ సాధకార సమితి అధ్యక్షులు బుస నాగరాజా వారి ఆధ్వర్యంలో లచ్చన్న చిత్రపటానికి పూజలు**

**బంగారుపాళ్యం ఏప్రిల్ 19 మనం న్యూస్ :** బంగారుపాలి మండలంలోని నలగంపల్లి పంచాయతీలో ఆదివారం డాక్టర్ సర్దార్ గౌతమ లచ్చన్న 20వ వర్ధంతి కార్యక్రమాన్ని చిత్తూరు పార్లమెంటు ఇదిగా సాధికార సమితి అధ్యక్షులు బుస నాగరాజు గౌడు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమర యోధుడు, బలహీన బడుగు వర్గాల ఆశాజ్యోతి, గీత కార్మికుల ఆరాధ్యదైవం డా"సర్దార్ గౌతు లచ్చన్న గారి 20వవర్ధంతికార్యక్రమం బంగారు పాళ్యం మండలం నలగాంపల్లె గ్రామంలో చిత్తూరు పార్లమెంటు ఈడిగ సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్ గారి ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించి, గౌతు లచ్చన్న గారు చేసిన సేవలును కొనియాడారు.ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం ఉపాధ్యక్షులు బుసా జనార్ధన్ గౌడ్, సంఘం నాయకులు బుసా సుబ్రమణ్యం గౌడ్, సుధాకర్ గౌడ్, మాధవరావు గౌడ్,టి.సి.యస్ ప్రెసిడెంట్ కోటపాటి బాలాజీ గౌడ్ గోపి నాథ్ గౌడ్ గౌడ్ సంఘం యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.ద

# కన్నుల పండుగగా శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజుల కళ్యాణం



**ఎస్ ఆర్ పురం ఏప్రిల్ 19 మనం న్యూస్...** ఎస్ఆర్ పురం పాయకట్టు ఎస్ఆర్ పురం మహాభారతంలో శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజు ఆదివారం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఆలయ అర్చకులు మంత్రోచ్ఛారణ మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించారు..ద్రౌపతి కళ్యాణానికి కుమారి, ఎత్తు రాజుల నాయుడు కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించి సంప్రదాయబద్ధంగా కుమారి, ఎత్తు రాజుల నాయుడు దంపతులు పీటలపై కూర్చుని దానం చేశారు..మంగళ వాయిద్యాలతో ఆరిమేను తీసుకువచ్చి వివాహ వేదిక పురోహితుల వేదమంత్రాల మధ్య పెళ్ళి తంతు ముగించారు. పరిసరాల ప్రాంతాల్లో గ్రామ ప్రజలు అమ్మవారికి అక్షింతలు వేశారు.చదివింపులు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వేణు నాయుడు, నారాయణస్వామి నాయుడు, రాజశేఖర్ నాయుడు, సుదర్శన్ నాయుడు, మాధవ నాయుడు, బ్రహ్మనాయుడు, కేశవులు నాయుడు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రథోత్సవం








**సోమల ఏప్రిల్ 19 మనం న్యూస్:** శ్రీ ప్రసన్న పార్వతీదేవి సమేత స్వయంబేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. సోమల స్వయంబేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజు స్వామివారు పార్వతి దేవి సమేతంగా పూల రథం లో మాడవీధులలో విహరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మరియు బ్రాహ్మణ సంఘం వారిచే హోమ పూజలు నిర్వహించి అభిషేకం చేశారు .ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తీసుకువచ్చి రథం లో ఉంచారు. బలిహరణం పూజలు చేసి తదుపరి రథోత్సవం ప్రారంభ పూజలను చేశారు. ఈ పూజలు అనంతరం బ్రాహ్మణులు మరియు ఆలయ ధర్మకర్తలు రథోత్సవం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బివి సోమశేఖర్ రాయల్ నరేంద్ర రాయల్ సుబ్రమణ్యం రాయల్ శోభన్ బాబు రాయల్ శివరామయ్య రాయల్ తోపాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# ద్విచక్ర వాహనంలో అదుపుతప్పి కల్వర్ట్ ను ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ఒకరు మార్గమధ్యంలో మృతి మరొకరు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు**



**ఎస్ఆర్ పురం ఏప్రిల్ 19 మనం న్యూస్...** మండలం లోని నెలవాయి ముద్ది కుప్పం మధ్యలో వే బ్రిడ్జి కల్వర్టును ద్విచక్ర వాహనంలో ఢీకొని ఒకరు మృతి మరొకరు తీవ్రగాయాలైన సంఘటన ఎస్ఆర్ పురం మండలంలో చోటు చేసుకున్నది ఎస్సై సుమన్ కథనం మేరకు ఎస్ఆర్ పురం మండలం ముద్ది కుప్పం గ్రామానికి చెందిన శరవణ పాతపాలెం దళితవాడకు చెందిన చంద్రం ఇద్దరూ పల్లిపట్టు వైపు నుంచి రాత్రి 11 గంటల ప్రాంతంలో ఎస్ఆర్ పురం వైపు వస్తుండగా ద్విచక్ర వాహనం అతివేగంతో నడిపి అదుపుతప్పి ముద్దికుప్పం మధ్యలో ఉన్న కల్వర్టును ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్రగాలై తీవ్ర గాయాలయింది స్థానికులు గమనించి 108 ద్వారా శరవణ తిరుపతి వైపు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో సర్వనా మృతి చెందాడు అలాగే గాయపడిన చంద్రన్ చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం చంద్రన్ చికిత్స పొందుతున్నారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..అలాగే కార్వేటినగరం సీఐ హనుమంతప్ప ఎస్సై సుమన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు..

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.. 1976-1977



**మనం న్యూస్ సదుం ఏప్రిల్ 19 :** అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1976- 77 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో వారికి చదువు చెప్పిన 6 మంది గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం అప్పటి సహచర విద్యార్థులకు ఒకరికొకరు మేమెంటోళను అందజేసి సన్మానాలు జరుపుకున్నారు. ఎవరెవరు ఎక్కడ ఎక్కడ ఉన్నారు? ఏ ఏ ఉద్యోగాలు చేసి పదవి విరమణ చేశారు. తదితరాలతోపాటు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను చెప్పుకొని మురిసిపోయారు. అనంతరం ఆ పాఠశాల విద్యార్థి జెడ్పి మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ తమ బ్యాచ్ విద్యార్థులు అందరూ కలిసి వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసుకొనుటకు తాను మూడు ఎకరాల స్థలాన్ని అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సహకారంతో స్వర్ణోత్సవాలకు గుర్తుగా ఇటీవల ఏడు లక్షల వ్యయం తో కొత్తగా నిర్మించిన స్టేజ్ ని ప్రారంభించారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా పాఠశాలలో కలసి చదువుకొన్నపాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమం ఐకార్ శాస్త్రవేత్త కరీముల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన ఉపాధ్యాయుడు జై కుమార్ రెడ్డి ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, నటరాజన్, రమేశ్, రవీంద్ర రెడ్డి, మునిరత్నం, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# రేణిగుంట ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం కై "వామపక్షలు శ్రమదానం"!

**సిపిఎంబి సిపిఐ నేతలను అడ్డుకున్న రైల్వే ఆర్పిఎఫ్!!**

**రేణిగుంట తాసిల్దార్ విచ్చేసి ప్రత్యామ్నాయ రోడ్డు మార్గానకై ప్రయత్నిస్తాం.. కమ్యూనిస్టులకు హామీ!!!**



**రేణిగుంట మనం ఏప్రిల్ 19 :** రేణిగుంటకు ప్రత్యామ్నాయం దారి లేదంటే.. "ఆమరణ నిరాహార దీక్ష" కు సిద్ధం? బివామపక్ష పార్టీలు ఉమ్మడి ప్రకటన! రేణిగుంట రైల్వే బ్రిడ్జి పనులు కారణంగా రోడ్డును మూసేయడం తో రేణిగుంట వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ కలిసి ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం కై ఏప్రిల్ 19న కమ్యూనిస్టులు "శ్రమదానం కార్యక్రమం"కు పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు రేణిగుంట చెక్ పోస్ట్ సర్కిల్ శ్రీనివాస జూనియర్ కాలేజీ ఉత్తరం వైపు ఉన్న రైల్వే అండర్ వార బ్రిడ్జి క్రింద నుండి స్కూటర్, కారు, ఆటో, జీపు, అంబులెన్స్ వంటి చిన్న వాహనాలు వెళ్లడానికి రోడ్డు మార్గం దారి కి అడ్డుగా ఉన్న డంపింగ్ చెత్తాచెదారం తొలగించారు. ఇంతలో రైల్వే ఆర్పిఎఫ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైల్వే స్థలంలో పనిచేయడానికి వీల్లేదని.. ముళ్ళ చెట్లను తొలగిస్తున్న కమ్యూనిస్టులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. శ్రమదానం ఆపేది లేదని.. మాపై కేసులు పెట్టిన ఈ పోరాటం ఆగదని, రేణిగుంట ప్రజలకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాన్ని చూపిస్తాంబి రైల్వే,రెవెన్యూ అధికారులు తెలుగుదేశం కూటం ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చేంతవరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదని శ్రమదానం ను అడ్డుకున్న రైల్వే ఆర్పిఎఫ్ పోలీసులకు తెగేసి చెప్పారు. వామపక్ష పార్టీలు సిపిఎంబి సిపిఐ పార్టీ "శ్రమదానం కార్యక్రమం" కు మద్దతుగా వైసిపి రేణిగుంట మాజీ సర్పంచి నగేష్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, టిడిపి నేతలు, గ్రామ పెద్దలు అండగా నిలబడ్డారు.దరైల్వే బ్రిడ్జి కింద ఉన్న ముళ్ళ చెట్లను కత్తి, గడపల తో నరికి మొక్కలను తొలగించడం జరిగింది. సిపిఎంబి సిపిఐ నేతలను అడ్డుకున్న రైల్వే ఆర్పిఎఫ్ సిబ్బంది సమక్షంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ గారితో ఫోన్ చేసి రేణిగుంట గ్రామ పెద్దలు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టు నేతలు కోరడంతో వెంటనే రేణిగుంట మండల తాసిల్దార్ ను శ్రమదానం కార్యక్రమం చేపట్టిన ఘటనా స్థలానికి పంపించడం.. రైల్వే బ్రిడ్జి రహదారిని పరిశీలించడం, జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి వామపక్ష పార్టీలు కోరిన విధంగా రేణిగుంట ప్రజలకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో "శ్రమదానం" ను తాత్కాలికంగా విరమించడం జరిగిందని సిపిఎం పార్టీ రేణిగుంట ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వైఎస్ మణి, సిఐటియు మండల కన్వీనర్ సెల్వరాజ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కార్తిక్ మీడియా సమక్షంలో రేణిగుంట ప్రజలకు తెలియజేయడం జరిగింది. మూడు రోజుల్లో ప్రత్యామ్నాయ రోడ్డు మార్గానికి రైల్వే, రెవెన్యూ ఉన్నతాధికారులు అనుమతి ఇవ్వకపోతే లేదా రోడ్డు తాత్కాలికంగా ఏర్పాటు చేయకపోతే.. పాలక వర్గంబి అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద "ఆమరణ నిరాహార దీక్ష" కు సిద్ధమవుతామని ఆదివారం నాడు పత్రిక మరియు ఎలక్ట్రాన్ మీడియా ద్వారా వామపక్ష పార్టీలు ఉమ్మడి ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు వెంకటరమణ, కుప్పస్వామి, చీరలయ్య, మునిస్వామి, దస్తగిరి, హరినాథ్, సెల్వరాజ్, హేమనాథ్, సిపిఐ పార్టీ నేతలు వైయస్ మణి, కార్తీక్, సెల్వం, రసూల్, చంద్ర, భాను, పెంచులయ్య, వైసిపి నేతలు ప్రభాకర్, రేణిగుంట మాజీ సర్పంచ్ నగేష్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అభిమాని పొర్లు దండాలు



**రామచంద్రాపురం, ఏప్రిల్ 19, మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడి, త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని ఓ అభిమాని తిరుచానూరు శ్రీ సూర్యనారాయణ స్వామి, శ్రీ పద్మావతి అమ్మ వార్ల ఆలయాల చుట్టూ పొర్లుదండాలతో, అంగ ప్రదక్షిణ చేసారు. వివారలకెళితే ఇలా వున్నాయి.... ఆదివారం రామచంద్రాపురం మండలం, పివిపురం పంచాయతీ, బలిజపల్లికి చెందిన నార్ల ఈశ్వర్ రాయల్ కరుడుగట్టిన చిరంజీవి కుటుంబ అభిమాని కావడమే కాక జనసేన సైనికుడు. రెండు రోజులకు ముందు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వల్ప అస్వస్థతకు గురి అయ్యారు. ఆయనకు వైద్య పరీక్షల అనంతరం చిన్నపాటి శస్త్ర చికిత్స చేసారు. దీంతో ఈశ్వర్ రాయల్ ఎండను సైతం లెక్క చేయకుండా తన అభిమాన నాయకుడు ఆరోగ్యం కోసం శ్రీ సూర్యనారాయణ స్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ముందు అఖిలాండడం వద్ద కర్పూరం వెలిగించి,కొబ్బరికాయ కొట్టి ఆలయం చుట్టూ పొర్లు దండాలు ప్రారంభించారు. అమ్మవారి ఆలయం చుట్టూ పొర్లుదండాలతో అంగప్రదక్షిణ చేసి అమ్మవారితో పాటుగా సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల నార్ల ఈశ్వర్ రాయల్ మాట్లాడుతూ తన అభిమాన నాయకుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని మొక్కుకున్నట్లు చెప్పారు. గతంలో చిరంజీవి పవన్ కళ్యాణ్ లా జన్మదిన దినాలను పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అలిపిరి మెట్ల మార్గంలో మోకాళ్ళ పైన, పొర్లుదండాలతో వెళ్లి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.అంతేకాక రాష్ట్రంలోని పలు దేవాలయాలలో అంగ ప్రదక్షణ, మోకాళ్ళతో నడక సాగించినట్లు వివరించారు. అంకితభావంతో ప్రజాసేవలో పాల్గొంటున్న పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం తాను ఏమి చేయడానికైనా సిద్ధమన్నారు. ఇలాంటి అభిమాని పవన్ కళ్యాణ్ కు ఉండటం ఎంతో గొప్ప విషయమని పలువురు ఈశ్వర్ రాయల్ ని అభినందించారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి కరపత్రాల ఆవిష్కరణ

**టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి**

**ఆలయ ప్రధాన కార్యదర్శి నిండుకుర్తి నరసింహులు**



**తిరుపతి ఏప్రిల్ 19 మనం న్యూస్ :** శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు అమ్మవారి జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని కరపత్ర ఆవిష్కరణ ను టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చేతుల మీద ఆలయ పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలోఅమ్మవారి పాదాల దగ్గర పూజించి ఆదివారం ఆవిష్కరించడం జరిగినది. 25వ తేదీ శనివారం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి వ్రతం నిర్వహణ ఉంటుంది. 26వ తేదీ ఉదయం అమ్మవారికి మంచినీళ్ళ కుంట నుంచి గంగా జలం తీసుకొచ్చి కార్యక్రమంతో అమ్మవారికి నాంది పూజ వాసవి హోమం తదుపరి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం తదుపరి కన్యకులకు పూజ 108 మంది పెళ్ళికాని కన్యకులకు పూజ అనంతరం అమ్మవారికి మహామంగ తదుపరి అలంకారం హారతి నైవేద్యంతో మధ్యాహ్నం వరకు కార్యక్రమాలు ముగిస్తాయి సాయంకాలం పూజల్లో భాగంగా ఆరు గంటలకి అమ్మవారికి గ్రామోత్సవం మెరవని తిరుపతిలో మాడవీధుల్లో నిర్వహణ ఏర్పాట్లు పాలకమండలి అత్యంత శోభాయమనంగా చేయడానికి పాలకమండలి ఏర్పాటు చేస్తోంది ప్రత్యేకంగా 324 మంది కంటే ఎక్కువ మంది మహిళల చేత అమ్మవారికి వివిధ ప్రాంతాల్లో పుష్పాభిషేకం ప్రత్యేక కార్యక్రమం గా నిర్వహణ ఏర్పాట్లు జరుగుతున్నాయి ఆర్యవైశ్యులు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి భక్తులు అందరూ కూడా ఆరోజు అమ్మవారి దర్శించి ధరించవలసిందిగా పేరుపేరునా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి నిండుకుర్తి నరసింహులు కోశాధికారి శిరీష మంజునాథ్ అలాగే వేషాలమ్మ పాలక మండలి సభ్యులు శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ పాలకమండలి సభ్యులు దిండుకుర్తిసుకుమార్ , కామిశెట్టి శ్రీధర్, ద్రాక్షసుబ్రమణ్యం , సురేష్, మహేష్, రామ్మూర్తి, మధు, వాసు, శ్రీలక్ష్మి,, అన్నం సురేష్, కామిశెట్టి కృష్ణమూర్తి, మిట్ట హేమచంద్ర కుమార్, జనార్ధన్, హిమకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్‌పై దాడి...ఇద్దరిపై కేసు నమోదు

**పిచ్చాటూరు ఏప్రిల్ 19 మనం న్యూస్ :** తాము కోరినచోట బస్సు ఆపలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దాడికి పాల్పడి, గాయ పర్చిన సంఘటన నాగలాపురంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. నాగలాపురం ఎస్ఐ సునీల్ తెలిపిన వివరాల మేరకు నాగలాపురం మండలం అనామత్తు కండ్రిగకు చెందిన న ఖ. బాబు (40) సత్యవేడు APSRTC డిపోలో కాంట్రాక్ట్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విధులలో భాగంగా ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం సత్యవేడు నుంది తిరుపతి కి వెళుతుండగా ఊత్తుకోట అంబేద్కర్ సర్కిల్ వద్ద బస్సు ఆపే విషయంలో నాగలాపురంకు చెందిన కొంతమంది వ్యక్తులతో డ్రైవర్ బాబుకు వాగ్వివాదం జరిగింది. అనంతరం అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణంలో 9 గంటలకు నాగలాపురం TRR కళ్యాణ మండపం సమీపంలో నాగలాపురం ఈస్ట్ హరిజనవాడకు చెందిన కాళియప్పన్ మరొక వ్యక్తి బస్సును అడ్డగించి డ్రైవర్ కండక్టర్‌ను దుర్భాషలాడి బస్సులోనికి ప్రవేశించి డ్రైవర్‌పై దాడి చేసి గాయపరిచారని తెలిపారు. డ్రైవర్, కండక్టర్ మొబైల్ ఫోన్లు, బస్సు తాళాలు బలవంతంగా తీసుకొని, భవిష్యత్తులో తాము చెప్పిన చోట బస్సు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించారు. ఈ ఘటన కారణంగా డ్రైవర్ ప్రభుత్వ విధుల్లో అంతరాయం కలగడంతో పాటు బస్సులో ఉన్న ప్రయాణికులకు అసౌకర్యం కలిగింది.దఅనంతరం నిందితులు మొబైల్ ఫోన్లు మరియు బస్సు తాళాలు తిరిగి ఇచ్చి అక్కడి నుండి వెళ్లిపోయారు. గాయపడిన డ్రైవర్ బాబును డిపో యూనియన్ నాయకులు సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. డ్రైవర్ బాబు ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన కాళియప్పన్ శ్రీ వేలుమురుగన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సునీల్ స్పష్టం చేశారు..

# అప్పలాయిగుంట గ్రామంలో సుమారుగా 3 కోట్ల రూపాయలతో అభివృద్ధి కీ బాటలు...

**ఒకే రోజు...ఒకే గ్రామం లో... కోట్ల రూపాయలతో ఆరు రోడ్లు ప్రారంభం...**

**శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీటీడీ లోకి చేర్చి,దేవస్థాన చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ముద్దన్న కే దక్కింది...**

**-నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్...**




**తిరుపతి జిల్లా...వడమాలపేట మండలం (అప్పలాయగుంట గ్రామం):**వడమాలపేట మండలం అప్పలాయగుంట పంచాయతీలో సుమారు 2.77 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 6 సీసీ రోడ్డు& లింకు తారు రోడ్లను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నాడు అప్పలాయిగుంట గ్రామం మారుమూలంగా ఉండేదని, టీటీడీ లోకి చేర్చి, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి చరిత్రను ప్రపంచ నలుమూలలకు వ్యాపింపచేసిన ఘనత నాటి మంత్రి కీ శే ముద్దుకృష్ణమ నాయుడు కే దక్కిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణం ద్వారా గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం అవుతాయని, ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని చెప్పారు. ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కూడా సమాంతరంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు వంటి రంగాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ హామీ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**వి కోట ఏప్రిల్ 19 మనం న్యూస్:** మండలంలోని ఓగు గ్రామంలోని జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామకుప్పం మండలం పెద్ద బల్దారు గ్రామానికి చెందిన జి కృష్ణమూర్తి 47 అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. మృతుడు సొంత పనుల నిమిత్తం పెద్ద బల్దారు నుండి వి.కోటకు జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వస్తుండగా తమిళనాడు రాష్ట్రం నుండి వి.కోట వైపు వస్తున్న మహేంద్ర తార్ ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే కృష్ణమూర్తి అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్ట తెలిసింది.కారు డ్రైవర్ యొక్క నిర్లక్ష్యమే అతివేగ ప్రమాదానికి కారణమైనట్లు స్థానికులు తెలిపారు.విషయం తెలుసుకున్న వి.కోట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుర్టం నిమిత్తం పలమనేరులకు తరలించారు.

# తిరుమల శ్రీవారి సేవలో సినీ హీరోయిన్లు..





**తిరుమల, ఏప్రిల్ 19,మనం న్యూస్:**తిరుమల శ్రీవారి సేవలో సినీ హీరోయిన్లు.ఆదివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో తమాన భాటియా, మానస వారణాసి వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.సినీ ప్రముఖులను చూడటానికి ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఆసక్తి చూపించారు.

# శక్తి టీం ద్వారా హాస్టల్స్, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు

**- ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, సైబర్ & ఆన్‌లైన్ మోసాలపై అవగాహన.**

**- సోషల్ మీడియా, ఫ్రాడ్ కాల్స్, అనుమానాస్పద లింక్స్‌పై జాగ్రత్తలు పిల్లల భద్రత, పోక్సో, బాల్య వివాహాలు, ట్రాఫికింగ్‌పై అవగాహన.**

**- డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, డిజిటల్ అరెస్ట్ పై హెచ్చరికలు.**





**తిరుపతి, ఏప్రిల్ 19, మనం న్యూస్:** జిల్లా ఎస్పీ సి.ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీమతి శ్రీలత గారి ఆధ్వర్యంలో శక్తి టీం పోలీసులు నగరంలోని హాస్టల్స్, గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, బాలికలు మరియు విద్యార్థినుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలు, లోన్ యాప్ & జాబ్ ఫ్రాడ్స్, ఫ్రాడ్ కాల్స్, సోషల్ మీడియా దుర్వినియోగం, అనుమానాస్పద లింక్స్, వీడియో కాల్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై అవగాహన కల్పించారు. అలాగే పిల్లలపై నేరాలు, పోక్సో కేసులు, బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా, డ్రగ్స్ ప్రభావం వంటి అంశాలపై వివరించారు. కేస్ స్టడీస్ ద్వారా ప్రస్తుత సంఘటనలను వివరిస్తూ అప్రమత్తత అవసరాన్ని తెలియజేశారు. అదనంగా వ్యక్తిత్వ వికాసం, మంచి అలవాట్లు, నైతిక విలువలు, ట్రాఫిక్ నియమాలు, సెల్ ఫోన్ & సోషల్ మీడియా వినియోగంపై జాగ్రత్తలు సూచించారు. అత్యవసర సమయంలో ఉపయోగపడే టోల్ ఫ్రీ నంబర్లు 112, 1972, 1930, 8099999977 మరియు శక్తి యాప్ వినియోగంపై ప్రజలకు తెలియజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, నేరాలను నివారించడంలో పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19,మనం న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని, వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో మళ్లీ ప్రజల సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షిస్తూ, ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో భాగంగా, శాస్త్రోక్తంగా చండీ హోమం మరియు మృత్యుంజయ హోమం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ గారికి ఆ దేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని, ఆయన సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొట్టేసాయి ప్రసాద్, ఏర్పేడు మండల అధ్యక్షుడు కిరణ్ రామిశెట్టి, కుమార్, జయప్రకాష్, గరికపాటి చంద్ర, మాధవ్ మహేష్, ఈర్ల చిరంజీవి, ఢిల్లీ బాబు, లీలాధర్, మోహన్,తేజ,జయరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. "లక్షలాది మంది ప్రజల ఆశాజ్యోతి అయిన పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని ఆ పరమశివుడిని వేడుకున్నాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో మరియు ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన పాత్ర ఎంతో కీలకం. వారు క్షేమంగా తిరిగి వచ్చి, మరింత ఉత్సాహంతో ప్రజా సేవలో పాల్గొనాలని ఆకాంక్షిస్తున్నాము," అని పేర్కొన్నారు.

# ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీబోయకొండ గంగమ్మ ఆలయంలో కిక్కిరిసిన భక్తజనం



**చౌడేపల్లి ఏప్రిల్ 19 మనం న్యూస్ :** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది రాష్ట్రం తో పాటు తమిళనాడు కర్ణాటక తెలంగాణ ల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో బోయకొండ ప్రాంతం భక్తజనసంద్రమైంది కొండ దినాన్ని పురస్కరించుకొని వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి ఉదయాన్నే విశేష అభిషేకాలు అలంకరణ నిర్వహించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు మౌలిక వసతులు సమకూర్చారు ట్రాఫిక్కు అంతరాయం వాటిల్లకుండా పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై చిన్నారెడ్డప్ప చర్యలు తీసుకున్నారు.



## ఘనంగా లగ్జరీ స్కిన్ అండ్ హెయిర్ కేర్ క్లినిక్ ప్రారంభం

- తిరుపతి లో అంతర్జాతీయ సాయి స్కిన్ & హెయిర్ కేర్ సేవలు



**తిరుపతి ఏప్రిల్ 19 మనం న్యూస్ :** తిరుపతిలో ప్రజలకు అంతర్జాతీయ స్థాయి స్కిన్ మరియు హెయిర్ కేర్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ ప్రముఖ డెర్మటాలజీ & ఏస్తెటిక్ క్లినిక్ 'హివాగా' తన 9వ బ్రాంచ్‌ను లగ్జరీ స్కిన్ అండ్ హెయిర్ కేర్ క్లినిక్ ఘనంగా ప్రారంభించారు . స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్‌లోని సీకాం కాలేజీ సమీపంలో అల్ట్రా లగ్జరీ సదుపాయాలతో ఈ నూతన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ బ్రాంచ్‌లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ హెయిర్ కటింగ్ నుంచి క్లిష్టమైన హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ వరకు, అలాగే ఆధునిక స్కిన్ కేర్ సేవలను నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి కస్టమర్ ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా విశ్లేషించిన తర్వాతే తగిన చికిత్సను అందిస్తామని స్పష్టం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో హివాగా అధినేత్రి హరిత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, నెల్లూరులో 8వ బ్రాంచ్ విజయవంతమైన అనంతరం తిరుపతిలో 9వ బ్రాంచ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కేంద్రంలో కస్టమర్ల కోసం అత్యాధునిక సదుపాయాలతో నాణ్యమైన సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## చదువు సంస్కృతితో వికాసం

విద్యార్థులు ప్రతిభను చాటాలి

అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం






**కురబలకోట, ఏప్రిల్ 19, మనం న్యూస్ :** విద్యార్థులు చదువులోనే కాకుండా సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ కనబరచి సమాజానికి గర్వకారణంగా నిలవాలని అన్నమయ్య జిల్లా డీఈఓ సుబ్రహ్మణ్యం సూచించారు. ఆదివారం రాత్రి ఆంగళ్లు మార్గంలోని విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. విశ్వం విద్యాసంస్థల అధినేత ఎం. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పాఠశాల దశలోనే పడుతుందని అన్నారు. చదువులో క్రమశిక్షణతో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుంటే సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల్లో కూడా విజయాలు సాధించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో ముఖ్య భాగమని ఆయన పేర్కొన్నారు. భారతీయ సాంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను అలరించాయి. చిన్నారుల ప్రతిభా ప్రదర్శనలు సభలో ఉన్న వారిని ఆకట్టుకుని హర్షధ్వానాలు అందుకున్నాయి. కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల అధినేత ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎం. బయ్యారెడ్డి, ఎంఈఓ ద్వారకనాథ్, ప్రిన్సిపాల్ రోజ్ లిన్ ప్రియ తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డీఈఓ బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల ఉత్సాహం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకంతో నిర్వహించిన ఈ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించాయి.

## శ్రీ మునీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**చిత్తూరు, ఏప్రిల్ 19, మనం న్యూస్:** చిత్తూరు జిల్లా నగిరి మున్సిపాలిటీ నగిరి పట్టణంలో బస్టాండ్ సమీపంలో వెలసియున్న శ్రీ మునీశ్వర స్వామి ఆలయము నందు విశేషమైన ఆదివారం నేడు ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయంలో గ్రానైట్ పనులు ఆలయం మొత్తము వంటశాల యశ్వంత్ స్టోర్ రూము కార్యాలయ రూములకు అన్నిటినీ సూపర్ క్వాలిటీతో గ్రానైట్ (చలువ) రాళ్లు పరచబడినది. పట్టణ ప్రముఖులు దివంగత శ్రీమతి జ్యోతి అమ్మ సుందర్ మొదలయ్యారు కుటుంబ సభ్యులు వారి జ్ఞాపకార్థం సుమారు4 నాలుగు లక్షల 25 వేల రూపాయల విలువతో చలువ రాళ్లు వేయటం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు వారికి నేడు ఘనంగా సన్మానించి శ్రీ మునీశ్వర స్వామి ప్రసాదాలు అందజేశారు. అదే రీతిలో స్వామి మహావృక్షం చుట్టూ స్టీల్ గేట్లు ఏర్పాటు చేయుటకు సుమారు 60, 000 రూపాయల విలువగల స్టీల్ గేట్లను అమర్చుటకు స్థానిక భక్తులు రమాదేవి బాబు ముందు నిలిచి ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం జరిగిన విశేష అభిషేక పూజలందు ఆలయ భక్తులు, సేవకులు, స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానంతరం విచ్చేసిన భక్తులందరికీ ప్రసాదములతో పాటు కుంకుమ, విభూది, పుష్పం ములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేద పండితులు శ్రీ శ్రీనివాసాచార్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## నేరరహిత సమాజంతోనే ప్రగతి సాధ్యం...

ఎస్ఐ నూరే హరీష పిలుపు





**రేణిగుంట, మనం ఏప్రిల్ 19:** ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే నేరరహిత సమాజం ఏర్పడుతుందని, తద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని గాజులమండ్యం ఎస్ఐ నూరే హరీష పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఎల్లమండ్యం కాలనీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ ఐ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విక్రయించినా లేదా వినియోగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రహదారి భద్రతపై సూచనలు చేస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాపాయమని హితవు పలికారు. ముఖ్యంగా మహిళలు బయటకు వెళ్లేటప్పుడు నగలు పట్ల జాగ్రతలు వహించాలి, మరియు చిన్నపిల్లల భద్రత పట్ల సమాజం అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. ఆపద సమయాల్లో 'డైల్ 100' లేదా 'దిశ' యాప్‌లను ఆయుధాలుగా వాడుకోవాలని, ఒంటరి ప్రయాణాల్లో అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని కోరారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో.. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలను ఎవరికీ షేర్ చేయకూడదని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే '1930' టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ఇందులో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన గుర్తుచేశారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, ప్రతి గ్రామాన్ని నేరరహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాజులమండ్యం పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక గ్రామస్థులు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుపల్లెలో ఉచిత మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

250 మంది కి వైద్య పరీక్షలు. మందులు పంపిణీ.



**రామచంద్రాపురం, ఏప్రిల్ 19, మనం న్యూస్:** మండలం అనుపల్లి గ్రామంలో, సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తిరుపతి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ఉదయం 9 గంటలకు వినాయక స్వామి గుడి వద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 250 మందికి సంకల్ప సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, వాసన్ ఐ కేర్ వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు డాక్టర్ బండ్ల సోమేశ్వర్ తెలిపారు. మెగా ఉచిత వైద్య శిబిరంలో250 మంది కి గుండె,ఊపిరి తిత్తులు, జనరల్ మెడిసిన్, డెంటల్, కండ్లు సంబంధించి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సోము రవికుమార్, రాజేష్ అయ్యర్ నేహా సురేష్ లెక్కల , వైద్య సిబ్బంది, స్థానిక యువత పాల్గొని రక్తదానం చేశారు.

## పీఎం బోర్డింగ్ హౌస్ పూర్వ విద్యార్థుల కలయిక....

మూసేసిన పీఎం బోర్డింగ్ ను మళ్లీ తెరవాలి పూర్వ విద్యార్థుల ఆకాంక్ష....



**రేణిగుంట మనం ఏప్రిల్ 19, మనం న్యూస్:** ఆదివారం జీవగ్రం నందు ఉన్న పీఎం బోర్డింగ్ హౌస్ లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పరచుకున్నారు. ఇందులో భాగంగా ఇక్కడ చదివినటువంటి పూర్వ విద్యార్థులు అందరూ అలింగణం చేసుకొని తేనేటి విందును భుజించారు. అనంతరం ఇక్కడి నుండి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉద్యోగులను పొందినటువంటివారు వారి యొక్క సలహాలను సూచనలను అనుబంధాలను అందరితో నెమరు వేసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పీఎం బోర్డింగ్ హౌస్ ను మూసివేయడం చాలా బాధాకరం మా పూర్వ విద్యార్థుల సహకారంతో మరల పీఎం బోర్డింగ్ హౌస్ ను ప్రారంభించి పిఎం హైస్కూల్ కు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని మాలాగే ఎంతోమంది విద్యార్థులు ప్రతిభావంతులై ఉన్నత స్థాయిలో ఉండాలని ఉదయ్ తెలిపారు ఇందుకోసం ఎటువంటి సహాయ సహకారాలు అందించడం కూడా మేము సిద్ధమని ప్రతి ఒక్కరూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సిఐ రవి, కానిస్టేబుల్ సూరి , కానిస్టేబుల్ దొరబాబు, మెడికల్ డిపార్ట్మెంట్ రాయలసీమ ఇంచార్జ్ భాస్కర్, యాంటీ కరప్షన్ విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ సభ్యుడు శేఖర్ బాబు , నాదెండ్ల గోపి , కిరణ్ , మోహన్, అల్లం రాజా, రఘు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా జరిగిన రక్తదాన శిబిరం...




**రేణిగుంట మనం ఏప్రిల్ 19 :** ఏర్పేడు మండలం ఆదివారం ఏర్పేడులో యువ సమాజ్ నిర్మాణ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులైన ఫౌండర్ డాక్టర్ గానుగ పెంట రమేష్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులైన తాళిక్కాల్ వెంకటేశ్వర్లు వారి ఆధ్వర్యంలో సంస్థ " 7 " వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పేడు సంత మైదానంలో గవర్నమెంట్ రూయ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది వారి పర్యవేక్షణలో సంస్థ సభ్యుల సహకారంతో విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి గారు మరియు దాతలు, సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా కార్యక్రమానికి హాజరు అయ్యి 33మందికి పైగా రక్తదానం చేశారు. తదుపరి సంస్థ ప్రతినిధులు గానుగ పెంట రమేష్, తాళిక్కాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి వారికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతీ ఒక్క రక్త దానం చేసిన దాతలకు అలాగే తమవంతు సహయ సహకారాలు అందించిన సేవా సంస్థ సభ్యులకు, మీడియా మిత్రులకు, పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. తదుపరి రూయా బ్లడ్ బ్యాంకు సిబ్బంది సంస్థ ప్రతినిధులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్లడ్ బ్యాంకు రమేష్( కౌన్సిలర్ ) సిబ్బంది షీలా,ఫాపు, స్వాతి,శీను సంస్థ సభ్యులు శేషాద్రి,కిషోర్, నరేష్,వంశీ,వెంకటేష్, కిరణ్, ప్రకాష్, హరీష్,మురళీ వేణు,చెందు,మరియు దాతలు పాల్గొని విజయవంతం చేశారు.

## కుప్పాల గిరిధర్ కు జీవిత సాఫల్య పురస్కారం అందజేసిన తిరుపతి సిటీ ఛాంబర్




**తిరుపతి, ఏప్రిల్ 19,మనం న్యూస్:** తిరుపతి సిటీ ఛాంబర్ వారు కె జి కె వ్యవస్థాపకులు మరియు బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ చేసిన సామాజిక సేవకి ఆదివారం మహతి ఆడిటోరియంలో జీవిత సాఫల్య పురస్కారం ఇచ్చి సత్కరించరూ. ఈ సందర్భంగా గిరిధర్ కుమార్ మాట్లాడుతూ నేను చేసిన సామాజిక సేవకి గుర్తుగా ఈ పురస్కారం అందుకున్నందుకు గర్వంగా వుంది. కె జి కె ఫౌండేషన్ తరపున కరోనా కష్టకాలంలో పేదలకు ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్ టీచర్స్ కి నిత్యావసర సరుకులు అందించడం మరియు మరెన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది భవిషత్తులో ఇటువంటి మరిన్ని సామజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా సిపాయి సుబ్రహ్మణ్యం, మాజీ మోహన్,గాంధీ , పోకల అశోక్ కుమార్ , అయూబ్ ఖాన్ , స్వరాజ్య లక్ష్మి , స్టాన్లీ , కరుణానిధి , చందన స్రవంతి , రజిని తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బర్త్ డే సీడీపీ విడుదల చేసిన నారా లోకేష్




చంద్రబాబు 76వ పుట్టినరోజు సందర్భంగా సీడీపీ విడుదల

సోషల్ మీడియా ద్వారా ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్

టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేష్ తొలి సందడి

పార్టీలో రెండో స్థానానికి లోకేష్ ప్రమోషన్ పై విశ్లేషకుల ఆసక్తి

### పాలనపై చంద్రబాబు దృష్టి పెట్టేందుకే పార్టీలో ఈ మార్పులని అంచనా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు 76వ పుట్టినరోజు (ఏప్రిల్ 20) సందర్భంగా ఆయన తనయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఒక కామన్ డిస్‌ప్లే పిక్చర్ (సీడీపీ)ని విడుదల చేశారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడైన తర్వాత లోకేష్ ఈ సీడీపీని ఆవిష్కరించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది."మన నాయకుడు ఎన్‌సీబీఎన్ గారి పుట్టినరోజు గౌరవార్థం ఈ సీడీపీని అధికారికంగా విడుదల చేయడం గర్వంగా ఉంది" అని లోకేష్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. ఊజదీచీంఅతీదీఅతీష్ట్రఝుఎజణా అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా జత చేశారు. ఈ సీడీపీ విడుదలతో టీడీపీ శ్రేణులు, అభిమానులు సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్ చిత్రాలను మార్చుకుంటూ చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవలే తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ కు కీలక పదోన్నతి లభించిన విషయం తెలిసిందే. పార్టీ చరిత్రలోనే తొలిసారిగా 'జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్' అనే పదవిని సృష్టించి, ఆ బాధ్యతలను లోకేష్ కు అప్పగించారు. ఈ నియామకంతో పార్టీలో లోకేష్ రెండో అత్యంత శక్తివంతమైన నేతగా, కార్యాచరణ అధిపతిగా మారారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు వీలుగా, పార్టీ వ్యవహారాలను నడిపించే బాధ్యతను లోకేష్ కు అప్పగించినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే వ్యూహంలో ఇది కీలక అడుగుగా పలువురు చూస్తున్నారు. ప్రస్తుతం లోకేష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకవైపు మంత్రిగా, మరోవైపు పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన లోకేష్... తన తండ్రి పుట్టినరోజు సందర్భంగా సీడీపీని విడుదల చేయడంతో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.